క్లుప్తంగా

చెరువులను ఆక్రమిస్తే కేసులు



చౌడి చెరువులో మట్టిని తొలగిస్తున్న దృశ్యం

నంగునూరు(సిద్దిపేట): చెరువులు, కుంటలను ఎవరైనా ఆక్రమిస్తే చర్యలు తప్పవని ఇరిగేషన్ ఏఈఈ రాజు హెచ్చరించారు. నంగునూరులోని చౌడి చెరువును కొందరు వ్యక్తులు మట్టితో పూడ్చి వేశారని ముదిరాజ్ కులస్తులు మంత్రి హరీశ్‌రావుకు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ చేపట్టిన ఇరిగేషన్ అధికారులు కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం చౌడి చెరువులను పూడ్చి వేసిన వారితోనే మట్టిని తొలగించారు. ఈసందర్భంగా ఏఈఈ రాజు మాట్లాడుతూ.. భూగర్భజలాలు పెరిగేందుకు దోహదపడే చెరువులను పూడ్చివేయడం సరికాదన్నారు. ఎక్కడైనా చెరువులు, కుంటలను పూడ్చివేస్తే ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేయాలని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

బీజేపీతోనే ఐక్యత సాధ్యం

బీజేపీ రాష్ట్ర నాయకుడు దరువు ఎల్లన్న



మాట్లాడుతున్న దరువు ఎల్లన్న

బెజ్జంకి(సిద్దిపేట): హనుమాన్ జయంతి సందర్భంగా కరీంనగర్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్‌కుమార్ నిర్వహించిన హిందు ఏక్తా యాత్రను విజయవంతం చేసినందుకు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు దరువు ఎల్లన్న నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. బెజ్జంకిలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ యాత్ర విజయవంతం హిందూవుల ఐక్యతకు నిదర్శనమన్నారు. బీజేపీతోనే అభివృద్ధితో పాటు ఐక్యత సాధ్యమవుతుందన్నారు. సమావేశంలో మండల అధ్యక్షుడు దోనె అశోక్, రామచంద్రం, బుర్ర మల్లేశం, శ్రీనివాస్, వెంకటేశం, సునిత, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం ఆరబెట్టుకొని తీసుకురావాలి



చౌటపల్లి ఐకేపీ కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న కరుణాకర్

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని చౌటపల్లి, హుస్నాబాద్ మండలంలోని పోతారం(ఎస్) గ్రామాల్లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా మార్కెటింగ్ ప్రాజెక్ట్ మేనేజర్ ఎస్ కరుణాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులందరూ ధాన్యాన్ని తాలు లేకుండా కల్లంలో ఆరబెట్టుకొని తీసుకురావాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో మెరుగైన వసతులను కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం జి.శ్రీనివాస్, ఏఈఓ రంజిత్, సీసీలు శ్రీలత, రవీందర్, సీఏ కౌసల్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రొటోకాల్ పాటించని అధికారులు



ప్రొటోకాల్ ప్రకారం ఫొటోలు లేని ఫ్లెక్సీ

మద్దూరు(హుస్నాబాద్): మండల కేంద్రంలో ప్రారంభమైన సీఎం కప్ క్రీడోత్సవాల్లో ప్రొటోకాల్‌కు అధికారులు తిలోదకాలు ఇచ్చారు. సోమవారం జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఈ క్రీడోత్సవాలను ప్రారంభించారు. కానీ వేదికపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో మాత్రం స్థానిక ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, స్థానిక జెడ్పీటీసీ గిరికొండల్‌రెడ్డిల ఫొటోలు లేకపోవడంతో పలువురు కాంగ్రెస్ నాయకులు, అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఈ క్రీడోత్సవాల ప్రారంభ ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్ కనీసం ప్రొటోకాల్ పాటించకుండా ఫ్లెక్సీని వేదికపై పెట్టడం సరికాదని పలువురు కాంగ్రెస్ నాయకులు వాపోయారు.

రోడ్లపై ధాన్యం ఆరబెట్టొద్దు

మిరుదొడ్డి(దుబ్బాక): వరిధాన్యం రోడ్లపై ఆరబెట్టడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని భూంపల్లి ఎస్‌ఐ గంగరాజు తెలిపారు. అక్బర్‌పేట, భూంపల్లి, కూడవెల్లి రహదారులపై ధాన్యం ఆరబెట్టిన రైతులకు సోమవారం అవగాహన కల్పించారు. ధాన్యం కుప్పలపై నల్లటి కవర్లు కప్పి బండరాళ్లు పెట్టడంతో రాత్రి సమయంలో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. రైతులు ఆలోచించి రైతులు వ్యవసాయ బావుల వద్ద దాన్యం ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ధాన్యం ఆరబెట్టిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రైతు సంక్షేమానికి ప్రాధాన్యం



చంద్లాపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీచైర్‌పర్సన్ రోజాశర్మ

చిన్నకోడూరు(సిద్దిపేట): ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ అన్నారు. మండల పరిధిలోని చంద్లాపూర్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఎంపీపీ మాణిక్యరెడ్డితో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తుందన్నారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సదానందంగౌడ్, సర్పంచ్ చంద్రకళరవి, ఎంపీటీసీ దుర్గారెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలి

దుబ్బాక: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరను పొందాలని ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్, జెడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ వెంకటరెడ్డి అన్నారు. సోమవారం రాయపోల్ మండలంలోని ముంగిస్‌పల్లి, బేగంపేట్ గ్రామాలతో పాటుగా దౌల్తాబాద్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మునయ్య, ఆర్ఐ భానుప్రకాశ్, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ గింజను కొనుగోలు చేస్తాం

జగదేవ్‌పూర్(గజ్వేల్): రైతు పండించిన ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కేంద్రానికి తీసుకురావాలని ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చిన్నకిష్టాపూర్, రాయవరం, తిమ్మాపూర్ గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మదాసు శ్రీనివాస్, రైతుబంధు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రవీందర్, ఎంపీపీ బాలేషంగౌడ్, ఎంపీపీ ఉపాధ్యక్షుడు భగవాన్, పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు కనకయ్య, పావని, లావణ్య, లక్ష్మి, యాదవరెడ్డి, రాములు, ఉపసర్పంచ్‌లు రాజిరెడ్డి, రమేశ్, కొండపోచమ్మ డైరెక్టర్ లక్ష్మణ్‌రాజ్, పీఏసీఎస్ డైరెక్టర్లు వెంకట్‌నర్సు, వెంకటయ్య, భూమయ్య, ఏఓ వసంతరావు, సీఈఓ రాములు తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

రేషన్ డీలర్లకు గౌరవ వేతనం ఇవ్వాలి



సిద్దిపేట కలెక్టరేట్‌లో రేషన్ డీలర్లు

సిద్దిపేటరూరల్: రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్లు మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాల క్రితం సీఎం కేసీఆర్ గౌరవవేతనం ఇస్తామని హామీ ఇచ్చారని.. అది ఇప్పటికీ నెరవేరలేదన్నారు. వచ్చేనెల 2వ తేదీ లోపు సమస్యలు పరిష్కరించాలని లేదంటే ఐక్యవేదిక ఆధ్వర్యంలో సమ్మె చేస్తామని హెచ్చరించారు.

హుస్నాబాద్: రేషన్ డీలర్లకు గౌరవ వేతనం ఇవ్వాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘాల ఐక్య వేధిక పిలుపు మేరకు సోమవారం రేషన్ డీలర్లు స్థానిక తహసీల్దార్ ఉన్నిసా బేగంకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల అసోసియేషన్ మండల అధ్యక్షుడు గంగారపు చేతన్, మండల కార్యదర్శి సయ్యద్ సలీం, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మాటూరి గోపి, లక్ష్మణ్, రాములు, శివ, లక్ష్మి, కళ, భానుప్రసాద్, కిరణ్‌కుమార్, రూప ఉన్నారు.

కొముురవెల్లి(సిద్దిపేట): రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించకుంటే జూన్ 5వ తేదీ నుంచి సమ్మెకు వెళ్తామని రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడు బ్రహ్మణపల్లి చంద్రయ్య అన్నారు. సోమవారం మండలంలోని రేషన్ డీలర్లతో కలసి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మీనారాయణకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఊడెం కృష్ణారెడ్డి, దశరథం, ప్రేమలత, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నకోడూరు(సిద్దిపేట): రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూన్ 5 నుంచి చేపట్టే సమ్మె నోటీస్‌ను చిన్నకోడూరు తహసీల్దార్ జయలక్ష్మికి అందజేశారు. రేషన్ డీలర్‌ల సంఘం మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, డీలర్లు సత్తయ్య, బాలెముల రాణీ వెంకట్‌రెడ్డి, బండి తిరుపతి, చంద్రయ్య, యూనుస్, బాల్‌రాజేశం, బాబు, భాను పాల్గొన్నారు.

గజ్వేల్‌రూరల్: రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని రేషన్ డీలర్ల సంఘం గజ్వేల్ డివిజన్ అధ్యక్షుడు అజీజ్ పేర్కొన్నారు.

సీసీరోడ్లకు నిధులు మంజూరు చేయండి

దుబ్బాకటౌన్: దుబ్బాక నియోజకవర్గంలో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును సోమవారం ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా దుబ్బాక నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సీసీరోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నిధులు మంజూరు చేయాలని మంత్రికి విన్నవించడంతో ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని హామీనిచ్చినట్లు ఎంపీ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

పొడి చెత్త సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య

హుస్నాబాద్: ప్రతి వార్డులో పొడి చెత్త సేకరణ కేంద్రాలు(రెడ్యూస్ రీయూస్ రీసైకిల్ (ఆర్ఆర్ఆర్) ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య సూచించారు. మున్సిపల్ సమావేశ మందిరంలో సోమవారం మెప్మా విభాగం రిసోర్స్ పర్సన్స్, మహిళా సంఘాల అధ్యక్షులతో మేరీ లైఫ్ మేరా స్వచ్ఛ్ షహర్ అనే కార్యక్రమంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రాజమల్లయ్య మాట్లాడుతూ.. ఆర్ఆర్ఆర్ కేంద్రం గురించి వార్డుల్లోని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సెంటర్ వద్ద ఎస్‌హెచ్‌జీకి సంబంధించిన 10 మంది ఉండాలన్నారు. ఈ నెల 20 నుంచి జూన్ 5వ తేదీవరకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. పొడిచెత్తకు సంబంధించిన అన్ని రకాల ప్లాస్టిక్ వస్తువులు, వాడిన బట్టలు, షాంపో కవర్లు, నూనె ప్యాకెట్ల కవర్లు, పుస్తకాలు మొదలైన వస్తువులు ఆర్ఆర్ఆర్ కేంద్రంలో తీసుకోవాలన్నారు. ప్రతి వార్డులో లా బుక్ మెయింటన్ చేయాలని కమిషనర్ సూచించారు. సమావేశంలో ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ రవికుమార్, మెప్మా సీఈఓ రాజు, ఆర్పీలు, ఓబీలు పాల్గొన్నారు.

ప్రతీ పౌరునికి రాజ్యాంగ గ్రంథాన్ని అందించాలి



వినతిపత్రం అందిస్తున్న డీఎస్పీ నాయకులు

సిద్దిపేటరూరల్: దేశంలోని ప్రతీ పౌరునికి ప్రభుత్వమే రాజ్యాంగ గ్రంథాన్ని అందించాలని డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రవిబాబు అన్నారు. సోమవారం ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు విశారదన్ మహరాజ్ పిలుపుమేరకు భారత రాజ్యాంగ గ్రంథాన్ని దేశ పౌరులందరికీ ఉచితంగా ప్రభుత్వాలే పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ అదనపు కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్‌కు రెండోసారి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రవిబాబు మాట్లాడుతూ.. దేశాన్ని ముందుకు నడిపిస్తున్నది భారత రాజ్యాంగమని, అలాంటి గ్రంథంపై ప్రజలకు అవగాహన లేక పార్లమెంటరీ, ప్రజాస్వామ్యం విఫలమవుతుందన్నారు. రాజ్యాంగంపై ప్రజలకు అవగాహన అవసరమని, ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సదన్, రాజు, లక్ష్మణ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం



గజ్వేల్‌లో మోకాళ్లపై నిలబడి నిరసన తెలుపుతున్న వీవోఏలు

గజ్వేల్‌రూరల్: తమ సమస్యలను పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగిస్తామని ఐకేపీ వీవోఏలు పేర్కొన్నారు. పట్టణంలోని అంబేడ్కర్ భవన్ వద్ద వీవోఏలు చేపట్టిన సమ్మె సోమవారం 8వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వీవోఏలు మోకాళ్లపై నిలబడి నిరసన తెలపగా వీరి సమ్మెకు ఎమ్మార్పీఎస్, అంబేడ్కర్ సంఘం నాయకులు మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న ఐకేపీ వీవోఏలపై ప్రభుత్వం చిన్న చూపు చూడడం తగదన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పొలిట్ బ్యూరో సభ్యుడు రాములుమాదిగ, అంబేడ్కర్ సంఘం నాయకులు యాదగిరి, వీవోఏల సంఘం నాయకులు నిఖిత, రుక్మిణి, కనకయ్య, రాజు, మహేష్, యాదగిరి, మమత, అరుణ, శ్రీనివాస్‌రెడ్డి, భిక్షపతి, కల్పన, రేణుక, సంతోష, వసంత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొండపాక(గజ్వేల్): వీఓఏల సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలని కోరుతూ సోమవారం మండలంలోని వీఓఏలు తహసీల్దార్ రామేశ్వర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వీఓఏల సంఘం మండల నాయకులు శంకర్, రాములు మాట్లాడుతూ.. 11రోజులుగా సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్నా ప్రభుత్వంలో చలనం లేకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో వీఓఏలు భాగ్య, పుశ్ప, చంద్రకళ, నాగలక్ష్మి, పద్మ, స్వప్న, అరుణ, లావణ్య, భాగ్యరాణి తదితరులు పాల్గొన్నారు.

మిరుదొడ్డి(దుబ్బాక): వీవోఏల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో మోకాళ్లపై నిలబడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వీవోఏలు మహేశ్, యమున, జమున, కల్పన, మంగమ్మ, పరశురాములు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే రసమయి జన్మదిన వేడుకలు



గాగాల్లాపూర్ వృద్ధాశ్రమంలో అన్నదానం చేస్తున్న నాయకులు

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ గ్రామాన బాణాసంచా పేల్చి, కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బెజ్జంకి లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గాగిల్లాపూర్ వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ, అన్నదానం చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన రక్తదాన శిబిరంలో మండల నాయకులు పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ లింగాల నిర్మల, జెడ్పీటీసీ కనగండ్ల కవిత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కచ్చు రాజయ్య, సర్పంచ్ మంజుల, నాయకులు, ప్రజాప్రతినిధులు శ్రీనివాస్‌గుప్తా, సంజీవరెడ్డి, మహేందర్‌రెడ్డి, బాలనర్సు, రాజు పాల్గొన్నారు.

చేర్యాల(సిద్దిపేట): పట్టణ కేంద్రంలో సాంస్కృతిక సారధి కళాకారుడు పిన్నింటి రత్నం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన కళాకారులు అనంతరం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మంగోలు చంటి, కళాకారుడు గెంటి ప్రసాద్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ పనులు ప్రారంభం

చేర్యాల(సిద్దిపేట): పట్టణ పరిధిలోని 1వ వార్డులో మంచినీటి సరఫరా కోసం ఏర్పాటు చేస్తున్న పైప్‌లైన్ పనులను సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని వార్డు పరిధిలో ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా పైపులైను పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మంగోలు చంటి, ఆడెపు నరేందర్, సతీశ్, కో-ఆప్షన్ సభ్యురాలు పచ్చిమడ్ల అంజనీదేవి, ఇన్‌చార్జ్ కమిషనర్ గణేశ్‌రెడ్డి, మేనేజర్ ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.



పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ స్వరూపరాణి

సంక్షిప్త వార్తలు

◆ **ఎరువులను సద్వినియోగం చేసుకోవాలి**

కోహెడ(హుస్నాబాద్): పచ్చిరొట్ట ఎరువులతో వరి సాగుపై అధిక దిగుబడి వస్తుందని ఎంపీపీ కొక్కుల కీర్తి అన్నారు. సోమవారం కోహెడ అగ్రోస్ కార్యాలయంలో పచ్చిరొట్ట ఎరువులను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం మండలానికి 65 శాతం సబ్సిడీ ద్వారా ఎరువులను మంజూరు చేసిందన్నారు. పచ్చిరొట్ట ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కొక్కుల సురేశ్, రైతుబంధు మండల కో-ఆర్డినేటర్ రాజేశ్వర్‌రావు, ఏఓ బోగేశ్వర్, ఏఈఓలు శివకుమార్, రేఖ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

◆ **స్పౌజ్ టీచర్ల పాయింట్లు తొలగించాలి**

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ఉపాధ్యాయుల బదిలీ కౌన్సెలింగ్‌లో స్పౌజ్ పాయింట్లు తొలగించాలని నాన్ స్పౌజ్ ఉపాధ్యాయులు అన్నారు. ఈ మేరకు సోమవారం సిద్దిపేట జిల్లాకు చెందిన నాన్ స్పౌజ్ ఉపాధ్యాయులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రికి హైదరాబాద్‌లో వినతిపత్రం అందించారు. స్పౌజ్ ఉపాధ్యాయులకు 10 పాయింట్లు ఇవ్వడంతో 20 సంవత్సరాల సీనియారిటీ ఉన్న ఉపాధ్యాయులు సైతం వెనుక ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో నాన్ స్పౌజ్ ఉపాధ్యాయులు కుటుంబానికి దూరంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రత్యేకంగా భార్యాభర్తలకు ప్రత్యేక పాయింట్లు అవసరం లేదని వాటిని తొలగించి, నాన్ స్పౌజ్‌లకు కలుగుతున్న ఇబ్బందులను తొలగించాలని కోరారు.

◆ **బహిరంగ సభకు తరలిన నాయకులు**

చేర్యాల(సిద్దిపేట): హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో జరిగిన సీపీఐ ప్రజా చైతన్య యాత్ర భారీ బహిరంగ సభకు చేర్యాల ప్రాంతం నుంచి జన సేవాదళ్ కార్యకర్తలు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ ఆధ్వర్యంలో తరలివెళ్లారు. తరలిన వారిలో జిల్లా సమితి సభ్యుడు ఈరి భూమయ్య, పట్టణ కార్యదర్శి ఉడుగుల శ్రీనివాస్, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు పొన్నబోయిన మమత, ఏఐకేఎస్ రైతు సంఘం జిల్లా నాయకుడు కత్తుల భాస్కర్‌రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేశ్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు సుదర్శన్ ఉన్నారు.

◆ **పచ్చిరొట్ట, జీలుగ ఎరువులతో భూసారం పెంపు**

కొండపాక(గజ్వేల్): పచ్చిరొట్ట, జీలుగ ఎరువులతో భూసారం పెరుగుతుందని గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టరు లగిశెట్టి కనకయ్య పేర్కొన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ.. యాసంగిలో వరి పంటకు వింత తెగుళ్ల సోకడంతో రైతులు విపరీతంగా మందులను పిచికారీ చేశారన్నారు. భూసారం పెంచేందుకు సబ్సిడీపై పచ్చిరొట్ట, జీలుగ విత్తనాలను 65 శాతం సబ్సిడీపై అందజేస్తుందన్నారు. ఎకరాలకు 15 కిలోల విత్తనాలు సరిపోతాయన్నారు. అవసరమున్న రైతులు ఆగ్రోస్ కేంద్రాల్లో నుంచి పట్టాదార్ పాస్‌బుక్, ఆధార్ కార్డును వెంట తీసుకెళ్లి విత్తనాలను తెచ్చుకోవాలన్నారు.

◆ **బీఆర్ఎస్ బూత్ కమిటీల కన్వీనర్లు ఎన్నిక**

దుబ్బాకరూరల్: మండలంలోని రామక్కపేట బూత్ కమిటీ కన్వీనర్లను సోమవారం ఎన్నుకున్నారు. 15వ వార్డు బూత్ కమిటీ కన్వీనర్‌గా అనుమాల రాజం, 16వ వార్డు బూత్ కమిటీ కన్వీనర్‌గా సంగెపు బాలయ్యలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శేర్ల కైలాష్, మండల అధ్యక్షుడు బాణాల శ్రీనివాస్, నాయకులు కిషన్‌రెడ్డి, స్వామి, ప్రభాకర్, కృష్ణ, మక్బుల్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడారంగానికి ప్రభుత్వం పెద్దపీట

జిల్లా వ్యాప్తంగా సీఎం కప్ మండల స్థాయి క్రీడాపోటీలు ప్రారంభం



గజ్వేల్: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి



మద్దూరు(హుస్నాబాద్): పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



దుబ్బాకలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు



కొండపాకలో టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న డీసీసీబీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి

గజ్వేల్: క్రీడారంగాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లోగల జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో సీఎం కేసీఆర్ కప్-2023 క్రీడాపోటీలను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపీపీ అమరావతి, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సీ రాజమౌళి, గజ్వేల్ ఆత్మకమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, ఎంఈవో సునీత, మున్సిపల్ వైస్‌చైర్మన్ జకియొద్దీన్, వైస్ ఎంపీపీ కృష్ణాగౌడ్, కౌన్సిలర్ అర్చన పాల్గొన్నారు.

జగదేవ్‌పూర్(గజ్వేల్): సీఎం కేసీఆర్ క్రీడలకు పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్సీ యాదవరెడ్డి అన్నారు. సోమవారం జగదేవ్‌పూర్‌లో సీఎం కప్ క్రీడలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలేషంగౌడ్, సర్పంచ్ లక్ష్మిశ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ కవిత, ఏఎంసీ వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నాచారం డైరెక్టర్ నాగరాజు, తహసీల్దార్ రఘువీరారెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

మద్దూరు(హుస్నాబాద్): యువతలో ఉన్న క్రీడ నైపుణ్యాన్ని వెలికితీసేందుకే సీఎం కేసీఆర్ సీఎం కప్ క్రీడా పోటీలను ఏర్పాటు చేశారని జనగామ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో సీఎం కప్ క్రీడాపోటీలను ఆయన ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ మల్లిపెద్ది సుమలతమల్లేశం, పీఏసీఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, తహసీల్దార్ భూపతి, ఏంఈవో నర్సింహారెడ్డి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

దుబ్బాకటౌన్: పట్టణంలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడా పోటీలను ఎమ్మెల్యే రఘునందన్‌రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ పుష్పలత కిషన్‌రెడ్డి, జెడ్పీటీసీ రవిందర్‌రెడ్డి, కౌన్సిలర్లు లలిత, మల్లారెడ్డి, ఎంపీడీవో భాస్కరశర్మ, ఎంఈఓ ప్రభుదాస్ తదితరులు ఉన్నారు.

క్రీడలతో శారీరక దారుఢ్యం పెంపు

కొండపాక(గజ్వేల్): క్రీడలు శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన కొండపాకలోని వేదా ఇంటర్నేషనల్ పాఠశాల ఆవరణలో సోమవారం సీఎం కప్ మండల స్థాయి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుగుణ, సర్పంచ్ మాధురీరెడ్డి, ఎంపీడీఓ రాంరెడ్డి, ఎంపీటీసీలు అనుసూయ, లక్ష్మి, ఉపసర్పంచ్ భాస్కర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక: రాయపోల్ మండల కేంద్రంలో వాలీబాల్ పోటీలను ఎంపీపీ అనితశ్రీనివాస్, జెడ్పీటీసీ యాదగిరి ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, ఎంపీడీవో మున్నయ్య, రాయపోల్ సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, వాలీబాల్ కోచ్ కనకయ్యయ, జాతీయ క్రీడాకారులు స్వామి, సీనియర్ క్రీడాకారులు పరశురాములు, అనీఫ్, సందీప్, నవీన్, శ్రీనివాస్, ప్రవీణ్, నరేష్, మధు పాల్గొన్నారు.

మిరుదొడ్డి(దుబ్బాక): మిరుదొడ్డిలోని బాలుర ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలను సోమవారం ఎంపీపీ గజ్జెల సాయిలు, డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సూకూరి లక్ష్మిలింగం, ఎంపీడీఓ రాజిరెడ్డి, మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ నమిలె భాస్కరాచారి, ఎంఈఓ ప్రభుదాసు పాల్గొన్నారు.

మర్కూక్(గజ్వేల్): మర్కూక్ ఉన్నత పాఠశాలలో సోమవారం క్రీడా పోటీలను ఎంపీపీ పాండుగౌడ్, జెడ్పీటీసీ మంగమ్మరాంచంద్రం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపాధ్యక్షుడు బాల్‌రెడ్డి, ఎంపీడీఓ ప్రవీన్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌రూరల్: మండలంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో పోటీలను ఎంపీపీ లకావత్ మానస ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కుమారస్వామి, హెచ్‌ఎం మనీల, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కోహెడ(హుస్నాబాద్): ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణలో పోటీలను ఎంపీపీ కీర్తి ప్రారంభించారు. కార్యక్రమంలో కొక్కుల సురేశ్, ఎంపీడీవో మధుసూదన్, భాగ్యలక్ష్మి, మహేందర్, రాజేశ్వర్‌రావు, మల్లేశం, ఆంజనేయులు, సురేశ్, శోభ, రమేశ్ పాల్గొన్నారు.

కొముురవెల్లి(సిద్దిపేట): మండలంలోని రసులాబాద్‌లో క్రీడా పోటీలను ఎంపీపీ కీర్తన ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వామి, ఎంపీడీవో అనురాధ, ఎంపీవో మంజుల పాల్గొన్నారు.

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని మల్లంపల్లి గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోటీలను ఎంపీపీ లక్ష్మి ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మంగ, ఇన్‌చార్జి ఎంపీడీఓ శంకరయ్య, సర్పంచ్ తిరుపతి పాల్గొన్నారు.

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకిలో క్రీడలను సోమవారం జెడ్పీటీసీ కవితతో కలిసి ఎంపీపీ లింగాల నిర్మల ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాము, ఏఎంసీ చైర్మన్ రాజయ్య, ఎస్ఐ ప్రవీణ్‌రాజ్, ఎంఈఓ పావని, ఎంపీటీసీ శారద, ప్యాక్స్ వైస్ చైర్మన్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

వర్గల్(గజ్వేల్): వర్గల్ నవోదయలో పోటీలను జెడ్పీటీసీ బాలమల్లుయాదవ్, ఎంపీపీ లతరమేశ్‌గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మేరీస్వర్ణకుమారి, తహసీల్దార్ సతీశ్‌కుమార్, ఎస్సై సంపత్‌కుమార్, మండల రైతు కో-ఆర్డినేటర్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా 100 మంది పైగా క్రీడాకారులు టోర్నీకి తరలిరాగా, తొలిరోజు కబడ్డీ పోటీలు హోరాహోరీగా సాగాయి. ఫైనల్స్‌లో మల్లారెడ్డిపల్లి జట్టు క్రీడాకారులు, నెంటూరు జట్టును ఓడించి విజేతగా నిలిచారు.

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని ముస్త్యాల క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్న పోటీలను ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో తారిఖ్‌అన్వర్, మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ గణేశ్‌రెడ్డి, ఎంపీడీఓ మహబూబ్‌అలీ, ఎస్ఐ భాస్కర్‌రెడ్డి, ఆర్ఐ రాజేందర్‌రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.